# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.03.01.2025.

## రోడ్డు ప్రమాద (హిట్ & రన్)కేసులలో బాధితులకు కేంద్ర ప్రభుత్వాల నుండి వచ్చే నష్ట పరిహారం అందేలా చేసిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు

శ్రీ ఎస్.వి రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ గారు ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి గౌరవ రాష్ట్ర డి.జి.పి. శ్రీ ద్వారకా తిరుమల రావు ఐ.పి.ఎస్.గారి నేతృత్వంలో సాంకేతిక పరిజ్ఞానంను ఆయుధంగా చేసుకుని ఎన్.టి.ఆర్ పోలీసు కమిషనరేట్ ను సాంకేతిక పరిజ్ఞానంలో దేశానికె తలమానికంగా నిలబెట్టాలనే ధ్యేయంతో స్మార్ట్ గా వ్యవహరిస్తూ టెక్నాలజీని ఉపయోగిస్తూ పలు అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

ఈ క్రమంలో సమాజంలో వివిధ రకాల నేరాలు, ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో మరియు ప్రజలు శాంతి భద్రతల పరంగా, ట్రాఫిక్ పరంగా పడుతున్న ఇబ్బందులను గుర్తించి స్మార్ట్ గా వ్యవహరిస్తూ సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించి త్వరితగతిన ఇబ్బందులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడంజరిగింది.

ఈ నేపథ్యంలో గుర్తు తెలియని వాహనాలు ఢీకొని మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి సుప్రీం కోర్ట్ తీర్పు మేరకు మరణించిన వారి కుటుంబాలకు 02 లక్షలు మరియు శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి 50 వేల రూపాయలను కేంద్ర ప్రభుత్వం వారు నష్ట పరిహారంగా అందించడం జరుగుతుందని తెలుసుకుని ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాద బాధితులను ఆర్ధికంగా ఆదుకుని న్యాయం చేయాలనే సహృదయంతో రోడ్డు ప్రమాద (హిట్ & రన్ కేసులలో) ( గుర్తు తెలియని వాహనాలు చేసిన రోడ్డు ప్రమాదాలలో) కేసుల చేధనకై మరియు కేంద్ర ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందించడానికి కావాల్సిన అన్ని పత్రాలను సేకరించడానికి డి.సి.పి. శ్రీ కృష్ణ మూర్తి నాయుడు గారి నేతృత్వంలో ఏ.సి.పి. పి. రామచంద్ర రావు గారు, ఎస్. ఐ. మల్లేశ్వరి గారు మరియు పోలీస్ సిబ్బందితో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

ది01.04.2022 నుండి ఇప్పటి వరకు ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో 221 జరిగిన రోడ్డు ప్రమాద (హిట్ & రన్) కేసులు నమోదైనవి. బాధితులకు కేంద్ర ప్రభుత్వం వారు అందించే నష్ట పరిహారం కోసం చేయవలసిన అప్లికేషన్ కు సుప్రీం కోర్ట్ సూచనల మేరకు 1-4 ఫారాలలో కావాల్సిన అన్ని వివరాలను జనరల్ ఇన్సూరెన్స్, డిప్యూటి కలెక్టరేట్ కార్యాలయం మరియు కలెక్టరేట్ మొదలగు శాఖలను

సమన్వయం చేసుకుంటూ కావాల్సిన పత్రాలను సమకూర్చుకుని పూర్తి వివరాలతో కూడిన ఫారాలను కలెక్టర్ గారికి పంపడం జరుగుతుంది. కలెక్టర్ గారు సంబంధిత క్లైమ్ అధికారులకు పంపి బాధితులకు నష్టపరిహారం అందేలాగా చేస్తారు. ఇప్పటి వరకు సదరు ప్రత్యేక బృందం వారు 120 కేసులకు సంబంధించిన ఫారాలను కలెక్టర్ గారికి పంపడం జరిగింది. వాటిల్లో జనరల్ ఇన్సూరెన్స్ అధికారులకు 30 వెళ్ళగా వాటిల్లో 15 మంది బాధితులకు 10 లక్షల 50 వేల రూపాయల నగదు వారి వారి ఎకౌంటు లలో జమ చేయడం జరిగింది. పోలీస్ కమీషనర్ గారు వీటిపై ప్రత్యేక చొరవ చూపి ఇన్సూరెన్స్ అధికారితో మాట్లాడి త్వరితగతిన వచ్చే విధంగా మాట్లాడటం జరిగింది.

ఈ నేపధ్యంలో ఈ రోజు నగర పోలీస్ కమీషనర్ గారి కార్యాలయం నందు పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు సదరు బాధిత కుటుంబాలతో సమావేశం ఏర్పాటు చేసి వారితో రోడ్డు ప్రమాద వివరాలపై మాట్లాడటం జరిగింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నుండి నష్ట పరిహారం రావడంలో కీలకంగా వ్యవహరించిన డి.సి.పి. శ్రీ కృష్ణ మూర్తి నాయుడు గారిని, డిప్యూటి కలెక్టర్ జి. మహేశ్వర రావు గారిని, స్టేట్ జనరల్ ఇన్సూరెన్స్ అధికారి డి.రామ్ సుధాకర్ గారిని, ఏ.సి.పి. పి. రామచంద్ర రావు గారిని, ఎస్.ఐ. మల్లీశ్వరి గారిని, డిప్యూటి తాసిల్దార్ ఎస్. నాగజ్యోతి గారు మరియు పోలీస్ సిబ్బందిని, కలెక్టర్ కార్యాలయ సిబ్బందిని, అభినందించారు.

ఈ క్రమంలో బాధిత కుటుంబాల వారు మాట్లాడుతూ.... రోడ్డు ప్రమాదాలలో నష్టపోయిన బాధిత కుటుంబాలకు ఈ విధంగా నష్టపరిహారం అందించి ఆదుకున్న పోలీస్ కమీషనర్ గారికి, కలెక్టర్ గారికి, మరియు ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారితోపాటు, డి.సి.పి.లు గౌతమీ షాలి ఐ.పి.ఎస్.గారు, తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.గారు, కృష్ణ మూర్తి నాయుడు గారు, డిప్యూటి కలెక్టర్ జి. మహేశ్వర రావు గారు, స్టేట్ జనరల్ ఇన్సూరెన్స్ అధికారి డి.రామ్ సుధాకర్ గారు, ఏ.సి.పి. పి.రామచంద్ర రావు గారు, ఎస్. ఐ. మల్లీశ్వరి గారు, ఇతర అధికారులు, పోలీస్ సిబ్బంది మరియు బాధిత కుటుంబాల వారు పాల్గొన్నారు.

* * *